

RNI No: APTEL/2021/80174

# మన జనప్రగతి

జనం కోసం. అక్షర ప్రగతి..

తెలుగు దినపత్రిక

www.manajanapragathi.com

managanapragthi@gmail.com

సంపుటి : 07 | సంచిక : 49 | పేజీలు : 08 | వెల : రూ. 2/ | 18-03-2024 | వైయస్ఆర్ కడప జిల్లా

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## వికసిత్ భారత్ మాత్రమే కాదు...

# వికసిత్ ఏపీ మా లక్ష్యం

## ప్రధాని మోడీ



విజయవాడ మన జనప్రగతి మార్చి 17:- ఆంధ్రా కుటుంబ సభ్యులందరికీ నమస్కారమంటూ ప్రధాని మోడీ తెలుగులో తమ ప్రసంగాన్ని ప్రారంభించారు. నిన్ననే షెడ్యూల్ విడుదలైందని.. ఎన్డీఏకు నాలుగు వందల సీట్లు రావాలి.. ఎన్డీఏకు ఓటేయాలన్నారు. ఏపీలోని చిలకలూరిపేటలోని బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఫలితాలు జూన్ 4వ తేదీన రాబోతున్నాయని.. ఫలితం కూడా 400కు పైగా ఎంపీ స్థానాలు రాబోతున్నాయన్నారు. దేశ, రాష్ట్ర ప్రగతి కోసం ఎన్డీఏ రావాలన్నారు. రాష్ట్రాల ఆశలు నెరవెరుస్తూ.. దేశం కోసం ఎన్డీఏ పని చేస్తోందన్నారు. చంద్రబాబు, పవన్ ఏపీ ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ ఎన్డీఏ లక్ష్యమన్నారు. ఎన్డీఏ కూటమి బలం పుంజుకుంటుందన్నారు. పేదలకు సేవ, పేదల కోసం ఆలోచన చేసే ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమని ప్రధాని వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పేదల కోసం ఎన్నో పథకాలు పెట్టామన్నారు. ఏపీలో జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా లబ్ది పొందారన్నారు. పీఎం కిసాన్ ద్వారా రైతులకు మేలు చేకూరుస్తున్నామన్నారు. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని మోడీ కోరారు. మేం పేదల అభ్యున్నతికి కృషి చేస్తాం.. ఇది మోడీ గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. "చంద్రబాబు చేరికతో ఎన్డీయే బలం మరింత బలపడింది.. చంద్రబాబు, పవన్ ఏపీ కోసం కష్టపడుతున్నారు.. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధిలో దూసుకుపోతుంది.. జూన్ 4న ఫలితాల్లో -2లో

# అమల్లోకి సీఏఏ..

## 18 మంది పాకిస్థానీలకు భారత పౌరసత్వం



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:- పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి రావడంతో గుజరాత్‌లో పాకిస్థాన్‌కు చెందిన 18 మంది శరణార్థులకు భారత పౌరసత్వం లభించింది. అహ్మద్‌బాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపునకు హాజరైన గుజరాత్ హోం సహాయ మంత్రి హర్ష్ సంఘవి వారికి పౌరసత్వం ప్రదానం చేశారు. 2016, 2018 గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పాక్, అఫ్గన్, బంగ్లాదేశ్ మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని మంజూరు చేయడానికి గుజరాత్‌లోని అహ్మదాబాద్, గాంధీనగర్, కచ్ జిల్లా కలెక్టర్లకు అధికారం ఉందని ప్రకటన తెలిపింది. ఇప్పటి వరకు విదేశీ శరణార్థులు 1,167 మందికి పౌరసత్వం ఇచ్చినట్లు పేర్కొంది. వికసిత్ భారత్ కల సాకారానికి అందరితో కలిసి పనిచేయాలని ప్రస్తుతం పౌరసత్వం పొందిన వారికి మంత్రి పిలుపునిచ్చారు. భారత అభివృద్ధి పథంలో భాగస్వాములవుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందిన వారందరినీ ప్రధాన స్రవంతిలో భాగం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని -2లో

# విచారణకు రావాలి


## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:- న్యూఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18, 21 తేదీల్లో విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు ఈడీ అధికారులు. సెంట్రల్ ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారణకు రావాలని అరవింద్ కేజ్రీవాల్ ను కోరారు ఈడీ అధికారులు. ఢిల్లీ జల్ బోర్డు (డీజేబీ)లో అక్రమాలకు సంబంధించి -2లో

# ఆఫ్ఘాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## బస్సు-ట్యాంకర్ ఢీ.. 21 మంది మృతి



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:-ఆఫ్ఘానిస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్షిణ ప్రాంతంలోని హెల్మండ్ ప్రావిన్సులో ఆదివారం బస్సు-ఆయిల్ ట్యాంకర్, మోటార్ బైక్ ఢీకొనడంతో 21 మంది మరణించారు. 38 మంది గాయాపడినట్లు ప్రావిన్షియల్ అధికారులు వెల్లడించారు. ఆఫ్ఘానిస్తాన్ మొత్తం సరైన రోడ్డు వ్యవస్థ లేకపోవడం, కొండలు-పర్వతాలు, లోయలు ఎక్కువగా ఉండటంతో అక్కడ రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. "ఆదివారం ఉదయం ఒక ట్యాంకర్, మోటార్ బైక్, ప్రయాణికులు బస్సు ఢీకొనడంతో 21 మంది మరణించారు, 38 మంది గాయపడ్డారు" అని ప్రావిన్షియల్ ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. హెల్మండ్ ప్రావిన్స్ గ్రిష్క్ జిల్లాలోని హెరాత్-కాందహార్ హైవేపై ఈ ప్రమాదం జరిగింది. మూడు వాహనాలు పరస్పరం ఢీకొనడంతో వాహనాలకు మంటలు అంటుకోవడంతో మృతుల సంఖ్య పెరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో 11 మందికి తీవ్రగాయాలు కాగా, 27 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హెరాత్ నగరం నుంచి రాజధాని కాబూల్‌కి ప్రయాణికులతో వెళ్తున్న బస్సు, బైక్‌ని ఢీకొట్టింది, దీంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ని ఢీకొట్టింది. దీంతో ఆయిల్ ట్యాంకర్‌కి మంటలు అంటుకున్నాయి. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు, ఆయిల్ ట్యాంకర్‌లోని ముగ్గురు, బస్సులోని 16 మంది మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 2022లో ఆయిల్ ట్యాంకర్‌తో కూడిన మరో ప్రమాదం జరిగింది, ఆఫ్ఘనిస్తాన్ లోని ఎత్తైన సలాంగ్ పాస్‌లో వాహనం బోల్తా పడటంతో మంటలు చెలరేగి 31 మంది మరణించారు.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి

## ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:- గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హాస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హాస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు. హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్క్మెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా -2లో

## ప్రజల జీవితాలు బాగుండాలని...

# ఈ పొత్తు పెట్టుకున్నాం

## చంద్రబాబు నాయుడు



విజయవాడ మన జనప్రగతి మార్చి 17:-ఐదేళ్లలో విధ్వ అహంకార పాలనతో ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుల చంద్రబాబు నాయడు. ప్రజల ఆశీర్వాదం మాకు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు ఎన్డీయేదేనని చంద్రబాబు స్పష్టం చేశారు టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సభ భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణ సభ ఇదని, ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ అన్నారు చంద్రబాబు. ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు ఒకటయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు చంద్రబాబు. మూడు పార్టీ జెండాలు వేరైనా, అజెండా ఒక్కటే అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపించే పార్టీలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఒక వ్యక్తి కాదని, దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న శక్తి అన్నారు చంద్రబాబు. మోదీ అంటే ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసం.. ప్రపంచ మెచ్చిన మేటి నాయకుడన్నారు. ప్రధాన మంత్రి -2లో

# అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎన్నికల కౌంటింగ్ తేదీ మార్పు



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:- అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో ఎన్నికల కౌంటింగ్ తేదీని మారుస్తూ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రెండు రాష్ట్రాల్లో జూన్ 2న కౌంటింగ్ నిర్వహిస్తామని ఈసీ వెల్లడించింది. శనివారం విడుదల చేసిన షెడ్యూల్ లో తొలుత జూన్ 4న కౌంటింగ్ ఉండగా.. ఆ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కౌంటింగ్ తేదీని మారుస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 19న అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది సార్వత్రిక ఎన్నికలు,అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన మరునటి రోజే అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో ఓట్ల లెక్కింపు తేదీలను భారత ఎన్నికల సంఘం సవరించడం గమనార్హం. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఇప్పుడు ముందుగా ప్రకటించినట్లుగా జూన్ 4న కాకుండా జూన్ 2న జరుగుతుంది.

# పేదల కల నెరవేరాలంటే మళ్ళీ జగనన్న రావాలి

## మురుగుడు లావణ్య

మంగళగిరి మన జన ప్రగతి మార్చ్ 17:- మంగళగిరి 29వ వార్డు అంజుమన్ ఉర్దూ స్కూల్ వద్ద ఆదివారం మాజీ కౌన్సిలర్ షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 27వ వార్డు మహిళల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీమతి మురుగుడు లావణ్య మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి లావణ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మహిళల కోసం చేయూత, డ్వాక్రా రుణమాఫీ, దిశా చట్టం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు. మహిళలు జగనన్నను ఆశీర్వదించాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదవాడి గడప వద్దకే సంక్షేమంను తీసుకువెళ్లి పరిపాలన అందిస్తున్నారన్నారు. పేదల కల నెరవేరాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రిగా రావాలన్నారు. అసెంబ్లీకి వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మీ మద్దతు, ఆశీర్వచనాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మురుగుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.





# విచారణకు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

మనీలాండరింగ్ విచారణలో అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ సమన్లు జారీ చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. మార్చి 18న విచారణకు హాజరు కావాలని అరవింద్ కేజ్రీవాల్ కు శనివారం నాడు సమన్లు జారీ చేసినట్టుగా ఆప్ ప్రకటించింది. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన కేసు గురించి తెలియదని ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషి ఆదివారంనాడు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ కేసును ఫేక్ కేసుగా అతిషి కొట్టిపారేశారు. ఈ నకిలీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కు సమన్లు జారీ అయ్యాయని అతిషి చెప్పారు. ఢిల్లీ జల్ బోర్డు విషయం ఎవరికీ తెలియదన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ వ్యవహారంలో కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయలేరేమోననే అనుమానంతో జల్ బోర్డు కేసులో ఙజ్రీవాల్ కు నోటీసులు పంపారని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడానికి బ్యాకప్ ప్లాన్ ప్రారంభించినట్టుగా అతిషి చెప్పారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈ నెల హొ21న విచారణకు హాజరు కావాలని మరోసారి అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ అధికారులు నోటీసులు పంపారు. ఈ విషయాన్ని మంత్రి అతిష్ ధృవీకరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరవింద్ కేజ్రీవాల్ కు ఎనిమిది దఫాలు ఈడీ అధికారులు నోటీసులు పంపారు. అయితే ఈ విషయమై ఈడీ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో కేజ్రీవాల్ శనివారం కోర్టుకు హాజరయ్యారు. అరవింద్ కేజ్రీవాల్ కు కోర్టు శనివారం నాడు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ అధికారుల విచారణను కేజ్రీవాల్ తప్పించుకుంటున్నారని బీజేపీ ఆరోపిస్తుంది. ఈడీ విచారణను ఎదుర్కోవాలని కేజ్రీవాల్ కు బీజేపీ సూచించింది. చట్ట ప్రకారంగా ఈడీ సమన్లు జారీ చేసింది. ఈడీ విచారణకు హాజరై సమాధానాలు చెప్పాలని బీజేపీ నేత హరీష్ ఖురానా కోరారు. లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించిన కొన్ని గంటలకే ఢిల్లీ ముఖ్యమంత్రికి సమన్లు అందిన విషయాన్ని అతిషి గుర్తు చేశారు. తమ రాజకీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకొనేందుకు ఈడీ, సీబీఐ, బీజేపీలు ఉపయోగించుకుంటున్నాయని అతిషి ఆరోపించారు. 2021-22కి సంబంధించి ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో హొకొంతమంది మద్యం డీలర్లకు ప్రయోజనం చేకూర్చినట్టుగా ఆరోపణలున్నాయి. ఈ విషయమై ఈడీ విచారణ చేస్తుంది.

# అమల్లోకి సీఏఏ..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. పాక్, అఫ్గన్, బంగ్లాలో మతపరమైన వివక్షను ఎదుర్కొని వలస వచ్చిన మైనారిటీలకు సులువుగా, వేగంగా ఇక్కడి పౌరసత్వం ఇచ్చేందుకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ల నుంచి వచ్చిన ముస్లిమేతర మైనారిటీలకు పౌరసత్వం ఇవ్వడం కోసం ఉద్దేశించిన 'పౌరసత్వ సవరణ చట్టం-2019' ని కేంద్ర ప్రభుత్వం మార్చి 11న అమల్లోకి తీసుకొచ్చింది. దీని కింద హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రిస్టియన్లకు ఇక్కడి పౌరసత్వం లభించనుంది.

# గుజరాత్ యూనివర్సిటీలో

(మొదటిపేజీ తరువాయి)

దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.

# 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

## జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



కడప మన జనప్రగతి మార్చి,17:- జిల్లాలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటన లు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా ఎస్. ఎస్. సి. పరీక్షల పర్యవేక్షణ అధికారి ఎం. వి. కృష్ణ రెడ్డి, డిఈఓ ఎం. అనురాధ లతో కలసి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలపై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా నందు 18.03.2024 నుండి 30.03.2024 వరకు జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి 153 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా లో 581 పాఠశాలల నుండి 27858 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవడం జరుగుతుందని, ఇందులో 14269 మంది అబ్బాయిలు మరియు 13589 మంది అమ్మాయిలు పరీక్ష రాయడం జరుగుతుందని ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.45 నిమిషముల వరకు పరీక్ష నిర్వహిచడం జరుగుతుంది. పరీక్షా కేంద్రానికి విద్యార్థులను ఉదయం 8.45 నిమిషాల నుండి పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే 153 పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ను ఇవ్వడం జరిగినది, పరీక్ష కేంద్రాలకు 1320 ఇన్విజిలేటర్స్ ను 153 సిట్టింగ్ స్క్వాడ్ లను ఇవ్వడం జరిగిందన్నారు. పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుపుటకు చీఫ్ సూపరింటిండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లకు తగు ఉత్తర్వులు జారీ చేయడమైనది. అన్ని పరీక్షా కేంద్రాలను " నో ఫోన్ జోన్ " గ ప్రకటించడం జరిగినదని మరియు ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి గారు తనిఖీ చేసి ఫర్నీచర్, వెంటిలేషన్, లైట్స్, ఫాన్స్, త్రాగునీరు మరియు టాయిలెట్స్ సౌకర్యాలు ఉండేలా చూసి అన్ని ఏర్పాట్లు చేయడమైనదన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా %=.ు.జ% వారికి బస్సుల ఏర్పాటు చేయమని, కరెంటు డిపార్ట్మెంట్ వారికి పరీక్ష సమయంలో ఎటువంటి అంతరాయంలేకుండా చూడాలని సూచనలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను, టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పరీక్షా కేంద్రానికి ఎవ్వరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం నందు పోలీస్ బందోబస్తు మరియు మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయడమైన దన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షను ఎటువంటి ఇబ్బంది లేకుండా రాసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక సెంటర్స్ నందు అదనపు సిట్టింగ్ స్క్వాడ్ లను మరియు %జ.జ% కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.. ప్రతి ప్రశ్నాపత్రమునకు Q.R కోడ్ ఇవ్వటం జరిగింది. కావున పరీక్ష ప్రశ్నాపత్రములు ఏ పరీక్ష కేంద్రాం నుండి బయటకు వచ్చిన కఠిన చర్యలు తీసుకోవాటం జరుగుతుందని తెలియచేయడమైన దని అన్నారు. పరీక్ష నిర్వాహకులందరికి ID కార్డ్స్ ఇవ్వటం జరిగిందని చెప్పారు. పరీక్షలకు సంబంధించి సందేహాలు నివృత్తి చేయుటకు విద్యాశాఖాధికార్యాలయం, కడప నందు'' 9573133385" నంబర్ తో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తవడం జరిగిందని ఆయన అన్నారు.

**ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలు:**

జిల్లా నందు ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలకు సంబంధించి పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలు ఈ నెల 18.03.2024 నుండి 27.03.2024 వరకు, సమయం మధ్యాహ్నం 2.30 నుండి సాయంకాలం 5. 30 నిమిషముల వరకు నిర్వహించడం జరుగుతుందని సార్వత్రిక పరీక్షలకు గాను 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 13 పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మరియు 28 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రలను ఏర్పాటు చేయడం జరిగింది. పదవ తరగతి పరీక్షకు 2408 మంది విద్యార్థులు హాజరవడం జరుగుతుంది, ఇంటర్మీడియట్ పరీక్షకు 7021 మంది విద్యార్థులు హాజరవడం జరుగుతుంది మొత్తం 9429 విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలకు జిల్లా నుండి హాజరవడం జరుగుతుంది. అలాగే 26 మంది చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లను పదవతరగతికి, 56 మంది చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లను ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకై నియమించడం జరిగింది. 06 ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, సార్వతిక పరీక్షలు జరుపుటకు పకడ్బందిగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

# ప్రజల జీవితాలు బాగుండాలని...

(మొదటిపేజీ తరువాయి)

అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచం మెచ్చిన మెరుగైన నాయకుడు మోదీ అని అన్నారు. పేదరికం నిర్మూలన కోసం మోదీ చేస్తున్న కృషికి , ఆయన ఆశయాలతో అనుసంధానం కావాలన్నారు. వికసిత్ భారత్‌కు ఇదే సరైన సమయం అన్న చంద్రబాబు.. అందుకు మనమంతా మోదీతో ఉండాలన్నారు. భారత్‌ను నెంబర్ 1గా మార్చే శక్తి మోదీకి ఉందన్న చంద్రబాబు, భారత్ శక్తివంతమైన జాతిగా చేయగల సత్తా ఆయనలో ఉందన్నారు. దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమస్యల వలయంలో కొట్టిమిట్టాడుతుందని గుర్తు చేశారు. 2014 విభజన తర్వాత సవాళ్లు, సమస్యలు అధిగమించామని, ఎన్డీయేలో భాగస్వాములయ్యాం. అనేక కార్యక్రమాలు చేశామన్నారు. 11 జాతీయ విద్యా సంస్థలను ఏపీలో నెలకొల్పామన్నారు. దేశంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని నిర్మాణానికి పునాదులు వేస్తే, మూడు ముక్కల మాటలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఆరోపించారు. పోలవరాన్ని గోదావరిలో కలిపారన్న చంద్రబాబు.. రాష్ట్రవ్యాప్తంగా సహజ వనరులు దోచేశారన్నారు. జె బ్రాండ్‌తో కల్తీ లిక్కర్ తెచ్చి అనేకమంది ప్రజలను బలితీసుకున్నాడని విరుచుకుపడ్డారు చంద్రబాబు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను జగన్ తరిమేశాడన్న చంద్రబాబు.. ఐదేళ్లలో రోడ్లు లేవు.. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధేలేదని ధ్వజమెత్తారు. ప్రజల గుండెల్లో మనశ్శాంతి లేదన్న చంద్రబాబు, బంగారు రాష్ట్రాన్ని జగన్ చీకటిమయం చేశాడని ఆరోపించారు. గతంలో లేని విధంగా అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేశాడన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించిన వారిని అణచివేసిన జగన్ అధికార దాహానికి బాబాయ్ బలయ్యాడన్నారు. ఇద్దరు చెల్లెళ్లు రోడెక్కి జగన్‌కు ఓటు వేయొద్దని చెప్పారంటే ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పరిపాలన పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతోందన్న చంద్రబాబు.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే 400కు పైగా సీట్లు వస్తాయన్న చంద్రబాబు, ఏపీలో 25 సీట్లు గెలిపించే బాధ్యత మీదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టి, రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాలని చంద్రబాబు నాయుడు అభ్యర్థించారు.

# వికసిత్ భారత్ మాత్రమే కాదు...

(మొదటిపేజీ తరువాయి)

ఎన్డీయేకు 400 సీట్లు దాటాలి.. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే మన లక్ష్యాలు నెరవేరుతాయి.. పేదల కోసం ఆలోచించేది ఎన్డీయే ప్రభుత్వమే.. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది.. పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు." - ప్రధాని మోడీప్రాంతీయ ఆకాంక్షలు, జాతీయ ప్రగతి ఆధారంగానే ఎన్డీయే ముందుకు వెళ్తోందని.. ఎన్నో విద్యాసంస్థల్ని కేంద్రం ఏపీకి కేటాయించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఏపీని విద్యా కేంద్రంగా చేయాలని సంకల్పించామన్నారు. తిరుపతి ఐఐటీ, కర్నూలులో ఐఐఐటీ, విశాఖలో ఐఐఎం, మంగళగిరికి ఎయిమ్స్ కేటాయించామన్నారు. ఎన్డీయేలో మేము అందరినీ కలుపుకొని వెళ్తామన్నారు. ఎన్నికలకు ముందే ఇండియా కూటమిలో పార్టీలు గొడవ పడుతుంటే, తర్వాత ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ట రోజున తెలుగు ప్రజలు ఎంతో ఆనందించారని మోడీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాముడు, కృష్ణుడి పాత్రలతో మెప్పించారని.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పోరాడారన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎన్టీఆర్ వ్యతిరేకించే వారన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ నిరంతరం తపించారని.. కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్‌ను ఇబ్బందులు పెట్టిందన్నారు. పీవీకి ఎన్డీయే ప్రభుత్వం భారతరత్న ఇచ్చింది, ఆయనను కాంగ్రెస్ ఎలా అవమానించిందో అందరికీ తెలుసన్నారు. సిద్ధాంతాలు కలవకున్నా.. కొన్ని పార్టీలు ఇండియా కూటమిలో చేరాయని.. ఇండియా కూటమికి దేశం మీద చిత్తశుద్ధి లేదని ప్రధాని విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఏపీ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ దెబ్బతీసింది. ఎన్డీఏ ఏపీ ఆత్మగౌరవాన్ని కాపాడింది. ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల చేశాం. పీవీ నరసింహారావుకు భారత రత్న ఇచ్చాం. ఎన్డీఏ పార్టీలకతీతంగా దేశ నేతలను గౌరవిస్తుంది. ఎన్డీఏను తిరిగి అధికారంలోకి తేవాలి.. ఏపీలో ప్రస్తుతమున్న ప్రభుత్వాన్ని దించేయాలి. ఏపీ ప్రభుత్వం ఎన్నో అవినీతి కార్యక్రమాలు చేపట్టింది. ఏపీ మంత్రులు అవినీతి మీదే ఫోకస్ పెట్టారు. ఐదేళ్లల్లో ఏపీ అభివృద్ధి కుంటుపడింది. ఎన్డీఏ అభ్యర్థులకు ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అర్థమైంది. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు వేర్వేరు అనుకోవద్దు. రెండూ పార్టీలూ ఒకటే. రెండు పార్టీల్లోని నాయకత్వాలు ఇద్దరూ ఒకే కుటుంబం నుంచి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్ వైపు వెళ్లేలా చేస్తున్నారు. ఏపీ ప్రజలు ఈసారి తప్పు చేయకూడదు. వచ్చే ఐదేళ్లల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఏపీ అభివృద్ధి జరగాలంటే లోక్ సభ, అసెంబ్లీ స్థానాల్లోని ఎన్డీఏ కూటమికే ఓటేయాలి. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. ప్రజాస్వామ్యంలో వెలుగులు వెలిగించేలా సెల్ ఫోన్లో లైట్లు వేయాలి." అని ప్రధాని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ టికెట్ ఇచ్చినా పోటీ చెయ్యం

## మాజీ మంత్రి మల్లారెడ్డి




హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:-తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అసెంబ్లీ ఎన్నికల రిజల్ట్ రిపీట్ చేయాలని కాంగ్రెస్.. ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి తాత్కాలికమేనని చెప్పేందుకు బీఆర్ఎస్.. మెజార్టీ సీట్లు, ఓట్లు సాధించి కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పేందుకు బీజేపీ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అందుకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. ఇక పలు పార్టీలకు చెందిన నేతలు కూడా గెలుపు అవకాశాలు ఉన్న పార్టీలోకి జంప్ అయ్యేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు,కీలక నేతలు అలా పార్టీలు మారి ఎంపీ టికెట్లు కూడా తెచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే ప్రచారం గత కొంత కాలంగా సాగుతోంది. మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డికి మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇస్తే పార్టీ మారటానికి ఆయన సిద్ధంగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ వాదనకు బలం చేకూర్చే విధంగా ఇప్పటికే సీఎం రేవంత్ సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్‌తో మల్లారెడ్డి భేటీ అయ్యారు కూడా. పార్టీ మారేందుకే ఆయన భేటీ అయినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మార్పుపై మరోసారి క్లారిటీ ఇచ్చారు. తన కుమారుడు భద్రారెడ్డికి మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ కోసం బీజేపీ, కాంగ్రెస్ నుంచి ప్రయత్నాలు చేసిన మాట వాస్తవమేనని మల్లారెడ్డి చెప్పారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ టికెట్ ఇచ్చినా తాము పార్టీ మారబోమని అన్నారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని చెప్పారు. తాను మళ్లీ ఎన్నికల్లో పోటీచేయబోనని, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారిస్తున్నానని అన్నారు. ఇక డీకేను కలవటంపై గతంలోనే మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. డీకే తనకు వ్యాపార భాగస్వామి అని.. వ్యాపారం విషయాలపై చర్చించేందుకే తాను ఢిల్లీలో డీకేను కలిసినట్లు చెప్పారు.కాగా, బీఆర్ఎస్ నుంచి తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని మల్లారెడ్డి మ్మెదట్లో కేసీఆర్‌ను కోరారు. మల్లారెడ్డి కోరిన విధంగా కేసీఆర్ టికెట్ ప్రకటించగా.. అనుహ్యంగా మల్లారెడ్డి యూటర్న్ తీసుకున్నాడు. మల్కాజిగిరి నుంచి తన కుమారుడు పోటీ చేయడని మల్లారెడ్డి కేటీఆర్‌ను కలిసి చెప్పారు. తన అల్లుడి అక్రమ నిర్మాణాలు కూల్చివేతతో మల్లారెడ్డి వెనక్కి తగ్గారని ప్రచారం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఆయన పోటీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వినిపించాయి. కానీ తాజాగా.. కాంగ్రెస్ టికెట్ ఇచ్చినా పోటీ చేయబోమని మల్లారెడ్డి ప్రకటించటం చర్చనీయాంశమైంది.

# బీఆర్ఎస్ కు మరో బిగ్ షాక్

## చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి రాజీనామా



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:- తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో చేరికల పర్వం ఊపందుకుంది. అధికార పార్టీ కాంగ్రెస్ లోకి జోరుగా చేరికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు పార్టీ మారగా, తాజాగా మరో సిట్టింగ్ ఎంపీ కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమయ్యారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేత కాసాని జ్ఞానేశ్వర్ ను పార్టీ ప్రకటించించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ కు రాజీనామా లేఖను సమర్పించినట్లు తన అభిమానులు, ప్రజలకు తెలియజేయడానికి ఈ లేఖ రాస్తున్నానని, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు బీఆర్ఎస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాజీనామా సమర్పించేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాను' అని ఆయన పేర్కొన్నారు.అధినేత కే చంద్రశేఖర్ రావుకు రాసిన రాజీనామా లేఖలో పార్టీ కల్పించిన అవకాశాలకు కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లాల ప్రజలను ప్రభావితం చేసే కీలక సమస్యలను పరిష్కరించడానికి బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని తెలిపారు. నా సామర్థ్యంపై మీకున్న నమ్మకమే నా పార్లమెంటరీ నియోజకవర్గమైన చేవెళ్ల ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడానికి నాకు శక్తినిచ్చిందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలనే కఠిన నిర్ణయానికి వచ్చాను. బరువెక్కిన హృదయంతో బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి సభ్యత్వాన్ని వదులుకుంటున్నా. నా హయాంలో కాంగ్రెస్ పార్టీ అందించిన మద్దతు అభినందనలు తెలియజేస్తున్నాను' అని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక చేవేళ్ల సిట్టింగ్ ఎంపీ రాజీనామాతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలిందని చెప్పక తప్పదు.

# అమెరికాలో గుంటూరు విద్యార్థి దారుణ హత్య



విజయవాడ మన జనప్రగతి మార్చి 17:- అమెరికాలో మరో తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. అతడు చదువుతోన్న యూనివర్సిటీలోనే దారుణంగా హత్య చేశారు. మార్చి 11న ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన విద్యార్థి హత్యకు గురయ్యాడు. తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన పరుచూరి అభిజిత్ (20).. బోస్టన్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అభిజిత్ యూనివర్సిటీ ప్రాంగణంలో గుర్తుతెలియని దుండగులు చేతిలో హత్యకు గురయ్యాడు. పక్కనే ఉన్న అడవుల్లోకి తీసుకెళ్లి.. కిరాతకంగా చంపి, మృతదేహాన్ని పడేశారు. అభిజిత్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. హత్య ఘటన వెలుగులోకి వచ్చింది.అభిజిత్ మొబైల్ నెంబర్ ఆధారంగా మృతదేహాన్ని పోలీసులు అడవిలో గుర్తించారు. అనంతరం కుటుంబసభ్యులకు వారు సమాచారం అందించారు. అభిజిత్ మృతదేహాన్ని భారత్‌కు పంపడానికి ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మృతదేహం చేరుకోగా.. అక్కడ స్వస్థలం బుర్రిపాలెం గ్రామానికి తరలించారు. అభిజిత్ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రుల చక్రధర్, శ్రీలక్ష్మి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చదువుకుని ప్రయోజకుడై వస్తాడనుకున్న కొడుకు... విగతజీవిగా తిరిగి రావడంతో ఆ తల్లిదండ్రులు బాధ వర్ణణాతీతం. వారిని దుఖాన్ని ఆపడం ఎవరికి సాధ్యం కావడం లేదు. అభిజిత్ అంత్యక్రియలు ఆదివారం జరిగాయి

# రేవంత్ రెడ్డి ఖబడ్దార్..

## నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకో

## సీఎంకు ఈటల వార్నింగ్



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే అందరికీ వార్నింగులు ఇస్తూ.. ఛాలెంజ్‌లు విసరటం చూస్తుంటాం.. కానీ రేవంత్ రెడ్డికే, అది కూడా సీఎం పదవిలో ఉండగా మాస్ వార్నింగ్ ఇచ్చారు మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్. రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు.. అంటూ వార్నింగ్ ఇచ్చారు. వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేసి చేస్తున్న వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ రెడ్డి.. రెండు నాల్కలధోరణితో మాట్లాడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమకు పెద్దన్న అని.. ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని మోదీ కేటాయించారని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. మళ్లీ అదే నోటితో ప్రధానిని తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కూడా అలానే మాట్లాడారని గుర్తు చేసిన ఈటల.. ఆయనకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుందంటూ హెచ్చరించారు.నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకోని జాగ్రత్తగా మాట్లాడాలని రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ హితవు పలికారు. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని విమర్శించిన రేవంత్ రెడ్డి కూడా తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.పిల్లి కళ్లు మూసుకొని పాలుతాగినట్టు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేదిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందన్నారు. “ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావని. నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారు అని మర్చిపోకు.” అంటూ వార్నింగ్ ఇచ్చారు. మల్కాజ్‌గిరిలో ఎవరు వచ్చినా.. ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టినా.. గెలిచేది బీజేపీనే అని.. ఈటల రాజేందర్ దీమా వ్యక్తం చేశారు.

# కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

## పటేల్ రమేష్ రెడ్డి, జగ్గారెడ్డి సతీమణికి పదవులు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:- తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మొత్తం 37 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఈ నెల 14వ తేదీనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. నామినేటెడ్ పదవుల జాబితాలో పార్టీలో చురుగ్గా పనిచేసి సేవలందించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి ఈ పదవులకు ఎంపిక చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపునిస్తూ పదవులిచ్చారు. నల్గొండ ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డికి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ, గుర్నాథ్ రెడ్డికి పోలీసు గృహనిర్మాణ సంస్థ, జగ్గారెడ్డి సతీమణి నిర్మలకు పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ, కాల్వ సుజాతకు వైశ్య సంస్థ ఛైర్మన్ పదవులు దక్కాయి. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో వీరు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి పదవుల భర్తీ ఉపకరిస్తుందని పార్టీ భావిస్తోంది. కాగా.. కార్పొరేషన్ ఛైర్మన్లలో ప్రధానమైన ఆర్టీసీ, ప్రెస్ అకాడమీ, సివిల్ కార్పొరేషన్, రెడ్కో ఛైర్మన్ తదితర కార్పొరేషన్ ఛైర్మన్ నియామకాలను హోల్డ్‌లో పెట్టారు.కార్పొరేషన్ ఛైర్మన్ల వివరాలు ఇవి...పటేల్ రమేశ్ రెడ్డి –టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్నిర్మల (జగ్గారెడ్డి సతీమణి)– పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థపొదెం వీరయ్య– అటవీ అభివృద్ధి సంస్థగుర్నాథ్ రెడ్డి (కొడంగల్)– పోలీసు గృహనిర్మాణ సంస్థకాల్వ సుజాత– వైశ్య సంస్థనేరెళ్ల శారద – మహిళా కమిషన్నూతి శ్రీకాంత్ –బీసీ ఆర్థిక సంస్థరాయల నాగేశ్వరరావు– గిడ్డంగుల సంస్థఎన్. ప్రీతమ్ –ఎస్సీ కార్పొరేషన్శివ సేనా రెడ్డి –తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీఈరవత్రి అనిల్– ఖనిజాభివృద్ధి సంస్థమెట్టు సాయికుమార్– మత్స్య సహకార సంఘాల సమాఖ్యజ్ఞానేశ్వర్ ముదిరాజ్– విజయా డెయిరీబెల్లయ్య నాయక్– గిరిజన సహకార ఆర్థిక సంస్థజంగా రాఘవరెడ్డి –ఆయిల్ ఫెడ్రియాజ్– గ్రంథాలయ పరిషత్జగదీశ్వర్రావు (కొల్లాపూర్)– ఇరిగేషన్ డెవలప్‌మెంట్ సంస్థఎస్. అన్వేష్ రెడ్డి– విత్తనాభివృద్ధి సంస్థఎం. విజయబాబు– రాష్ట్ర సహకార గృహనిర్మాణ సమాఖ్యకాసుల బాలరాజు– అగ్రోస్బండ్రు శోభారాణి– మహిళా సహకార అభివృద్ధి సంస్థమానాల మోహన్ రెడ్డి– రాష్ట్ర సహకార యూనియన్చల్లా నరసింహారెడ్డి– అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థకె. నాగు– గిరిజన సహకార, ఆర్థికాభివృద్ధి సంస్థజనక్ ప్రసాద్– కనీస వేతన సలహామండలిఎం.వీరయ్య– వికలాంగుల సంస్థనాయుడు సత్యనారాయణ– హస్తకళల సంస్థఎం.ఎ. జబ్బార్– వైస్ చైర్మన్, మైనార్టీల ఆర్థిక సంస్థమల్ రెడ్డి రాంరెడ్డి– రోడ్డు అభివృద్ధి సంస్థ జె. జైపాల్– అత్యంత వెనుకబడిన వర్గాల అభివృద్ధి సంస్థ ఈ వెంకట్రాంరెడ్డి– కాకతీయ అర్బన్ అభివృద్ధి సంస్థఎం.ఎ.పహీం– తెలంగాణ ఫుడ్స్ఎ. ప్రకాశ్ రెడ్డి– రాష్ట్ర ట్రేడింగ్ ప్రమోషన్ కార్పొరేషన్కె. నరేందర్ రెడ్డి– శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థపుంజాల అలేఖ్య– సంగీత నాటక అకాడమీఎన్. గిరిధర్ రెడ్డి– ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థమన్నె సతీష్ కుమార్– రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ అభివృద్ధి సంస్థ.

# తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

## దర్శనాల విషయంలో టీటీడీ కీలక నిర్ణయం.. ఆ కోటా పెంపు



తిరుమల మన జనప్రగతి మార్చి 17:- తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు శుభవార్త. భక్తుల దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు దాతల ఆఫ్‌లైన్ టికెట్ల కోటాను పెంచుతూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. దీంతో తిరుమల శ్రీవారి దర్శనం వారికి సులువు కానుంది. శ్రీవాణి ట్రస్టుకు పదివేల రూపాయలు విరాళం అందించేవారికి 500 రూపాయలు అదనంగా చెల్లిస్తే శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తారు. ఆన్‌లైన్, ఆఫ్ లైన్ రెండింటిలోనూ ఈ విధానం అమల్లో ఉంది. కొత్తగా తిరుపతి విమానాశ్రయం లోను శ్రీవాణి ట్రస్టు డొనేషన్ కౌంటర్ ప్రారంభించారు.అయితే ఏపీలో ఎన్నికల కోడ్ కూసింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గతంలో మాదిరిగా తిరుమలలో శ్రీవారి దర్శనానికి , వసతి సౌకర్యానికి సిఫార్సు లేఖలు స్వీకరించమని టీటీడీ ఇటీవల స్పష్టం చేసింది. తిరుమల శ్రీవారి దర్శనానికి స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి కల్పిస్తామని స్పష్టం చేసింది. ధర్మకర్తల మండలి నిర్ణయంతో శనివారం నుంచి తిరుమలలో శ్రీవారి దర్శనానికి, వసతికి సిఫార్సు లేఖలను రద్దు చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుంది.శ్రీవారి దర్శనానికి సిఫార్సు లేఖలు రద్దుచేసిన నేపథ్యంలో.. శ్రీవాణి ట్రస్టు దర్శనాల సంఖ్యను పెంచాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీవారి దర్శనానికి రావాలనుకునే భక్తులకు ఇబ్బందులు కలగకుండా శ్రీవాణి ఆఫ్‌లైన్ టికెట్ల కోటాను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 20 నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 20 నుంచి 24వ తేదీవరకూ సాలకట్ల తెప్పోత్సవాలు జరుగుతాయి. రాత్రి 7 గంటల నుంచి 8 గంటలవరకూ పుష్కరిణిలో స్వామివారు విహరిస్తారు. తెప్పోత్సవాల కారణంగా మార్చి 20, 21వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ విషయాలను తిరుమలకు వచ్చే భక్తులు గుర్తుంచుకోవాలని సూచించింది.

# సిద్ధూ మూస్ వాలాకు సోదరుడొచ్చాడు

## మగబిడ్డకు స్వాగతం పలికిన తల్లిదండ్రులు..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:-దివంగత పంజాబీ గాయకుడు సిద్ధూ మూస్ వాలాకు సోదరుడు వచ్చాడు. ఆయన తల్లిదండ్రులైన బల్కౌర్ సింగ్, చరణ్ కౌర్ ఆదివారం పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని మూస్ వాలా తండ్రి తన అధికారిక ఫేస్ బుక్ పేజీల్లో ఈ విషయాన్ని షేర్ చేశారు. తమతో మూస్ వాలా తమ్ముడు ఉన్నాడని పేర్కొన్నారు. “శుభదీప్ ను (సిద్ధూ మూస్ వాలా) ప్రేమించే కోట్లాది మంది ఆశీస్సులతో ఆ సర్వశక్తిమంతుడు శుభ్ తమ్ముడిని మా ఒడిలో ఉంచాడు. వాహెగురు ఆశీస్సులతో కుటుంబం ఆరోగ్యంగా ఉంది. అపారమైన ప్రేమకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు” అని బల్కౌర్ సింగ్ పేర్కొన్నారు.హా 58 ఏళ్ల వయసులో తన భార్య చరణ్ కౌర్ గర్భం దాల్చిందన్న వార్తలను బల్కౌర్ సింగ్ ఖండించారు. అలాంట వదంతులను నమ్మవద్దని కోరారు. “మా కుటుంబం గురించి ఆందోళన చెందుతున్న సిద్ధూ అభిమానులకు ధన్యవాదాలు. అయితే తమ కుటుంబం గురించి చాలా పుకార్లు వస్తున్నాయి. వాటిని నమ్మవద్దని వేడుకుంటున్నాం. ఏ వార్త అయినా మా కుటుంబం మీ అందరితో పంచుకుంటుంది” అని ఆయన పేర్కొన్నారు.హా కాగా.. పలు మీడియా కథనాల్లో వచ్చిన సమాచారం ఆధారంగా మూస్ వాలా తల్లి విట్రో ఫెర్టిలైజేషన్ థెరపీ (ఐవీఎఫ్) గర్భం దాల్చింది. ఇదిలా ఉండగా.. 2022 మే 29న మాన్సాలో సిద్ధూ మూస్ వాలా హత్యకు గురయ్యాడు. అప్పుడు ఆయన వయస్సు 28 సంవత్సరాలు. ఆయన వాహనంలో ఉండగానే దుండగులు పాయింట్ బ్లాంక్ రేంజ్ లో కాల్పులు జరిపారు. దీంతో డ్రైవర్ సీటులోనే అతడు కుప్పకూలిపోయాడు. అయినా దుండుగులు 30 రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో ఆయన మరణించాడు.హా కాగా.. మూస్ వాలా పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో మాన్సా నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఆప్ అభ్యర్థి విజయ్ సింగ్లా చేతిలో ఓడిపోయారు. అయితే మూస్ వాలా హత్యలో ప్రమేయం ఉన్న గ్యాంగ్ స్టర్ బిష్ణోయ్ ను.. ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉగ్రదాడులు జరిపేందుకు యువతను రిక్రూట్ చేసుకోవడానికి కుట్ర పన్నారన్న ఆరోపణలతో ఎన్ ఐఏ అదే ఏడాది నవంబర్ 23న అరెస్టు చేసింది.

# గ్రూప్-1 పరీక్షల్లో కాపీయింగ్

## సెల్‌ఫోన్‌లో చూసి ఎగ్జామ్ పట్టుబడిన వ్యక్తి




విజయవాడ మన జనప్రగతి మార్చి 17:- ఏపీలో గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ప్రారంభం కాగా.. ఓ వ్యక్తి కాపీయింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ఒంగోలు క్విస్ ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రంలో కాపీ చేస్తూ ఓ అభ్యర్థి పట్టుబడ్డాడు. పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్‌తో ప్రవేశించిన అభ్యర్థిని కాపీ చేస్తుండగా ఇన్విజిలేటర్ పట్టుకున్నారు. అతడిని కాలేజీ యాజమాన్యం పోలీసులకు అప్పగించారు. ఆ కాపీయింగ్ చేస్తున్న అభ్యర్థిని బేస్తవారిపేటకు చెందిన శివశంకర్‌గా గుర్తించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ వారి కళ్లుగప్పి సెల్‌ఫోన్‌ను పరీక్షా కేంద్రంలోకి తీసుకెళ్లాడు. ఆ అభ్యర్థిని ఒంగోలు పోలీసులు విచారిస్తున్నారు. పరీక్షా కేంద్రంలోకి అసలు సెల్ ఫోన్ ఎలా తీసుకు వెళ్లగలిగారని శివ శంకర్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా.. పరీక్ష జరుగుతున్న తీరును ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ.. ఈ సారి అత్యధికంగా 1.48 లక్షల మంది అప్లై చేశారని, 18 జిల్లాలో 301 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఇవాళ్టి పరీక్షలో 72.3 శాతం హాజరు నమోదైందని ఆయన వెల్లడించారు. 6145 కెమెరాలతో , లైవ్ టీ వీ స్ట్రీమింగ్ చేస్తూ పర్యవేక్షిస్తున్నామని సవాంగ్ తెలిపారు. 2018 గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను హైకోర్టు రద్దు చేయడంపై గౌతమ్ సవాంగ్ స్పందించారు. ప్రజాస్వామ్యంలో కోర్టుల్లో లిటిగేషన్ అనేది పార్ట్ ఆఫ్ ది ప్రాసెస్ అని, చరిత్ర చూస్తే కోర్టులో లిటిగేషన్ లేకుండా ఎక్కడా ప్రాసెస్ జరగలేదన్నారు.

# ఎప్పటి పిటిషన్‌లను అప్పుడే ధీటుగా ఎదుర్కోవాలి

విజయవాడ మన జనప్రగతి మార్చి 17:- విశాఖలో ఉత్తరాంధ్ర వైసీపీ న్యాయ విభాగం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యన్నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఏడాది %×దీ% సిలబస్‌తో ఫస్ట్ క్లాస్ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయ న్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం అప్పులు చేశామని ఆయన అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రాకుండా వుండాలంటే మరోసారి వైసీపీ అధికారం చేపట్టాలని, ప్రతిపక్షాలు గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించి ప్రభుత్వం ను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తాయని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా ‘కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ న్యాయవాద విభాగం అప్రమత్తంగా వుండాలి ఎప్పటి పిటీషన్ లను అప్పుడే ధీటుగా ఎదుర్కోవాలి విశాఖ ను రాజధాని గా ప్రకటించడం ఎవరి మీదో కక్షతో చేసిన నిర్ణయం కాదు అభివృద్ధి వికేంద్రీకరణ కోసం చేసిన ఆలోచన లక్ష 19వేల కోట్ల తో అమరావతి నిర్మాణ ప్రణాళిక 15ఏళ్ల కాలంలో 20లక్షల కోట్లకు పెంచే ప్రయత్నం చేశారు లక్షల కోట్లు పెట్టీ 50 వేల ఎకరాలలో అభివృద్ధి చేయడం అవసరమా?. 10 వేల కోట్లు పెడితే వైజాగ్ దేశం గర్వించదగ్గ రాజధానిగా మార్చడం అవసరం అని భావించాం దుష్ట శక్తులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం మేధావులు పై వుంది.’ అని మంత్రి బొత్స అన్నారు.



# బీఆర్ఎస్‌కు షాక్

## కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, దానం నాగేందర్



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:-చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, హాఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ లు ఆదివారంనాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో హావీరిద్దరూ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. చేవేళ్ల పార్లమెంట్ స్థానం నుండి హాగత ఎన్నికల్లో రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. అయితే హాచేవేళ్ల పార్లమెంట్ స్థానం నుండి తొలుత రంజిత్ రెడ్డి పేరును ఖరారు చేశారు.ఆ తర్వాత హాచేవేళ్ల నుండి పోటీకి హారంజిత్ రెడ్డి ఆసక్తిని చూపలేదు. దరిమిలా చేవేళ్ల నుండి రంజిత్ రెడ్డి స్థానంలో కాసానిహా జ్ఞానేశ్వర్ కు బీఆర్ఎస్ టిక్కెట్టు కేటాయించింది. బీఆర్ఎస్ కు హాచేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి హాఆదివారం నాడు రాజీనామా చేశారు ముఖ్యమంత్రి, టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల బీఆరెస్ ఎంపీ రంజిత్ రెడ్డి , ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ .బీఆర్ఎస్ రాజీనామా చేసిన హాకొన్ని గంటల్లోనే హాకాంగ్రెస్ పార్టీలో ఆయన చేరారు.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇటీవలనే హాదానం నాగేందర్ హాసీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత హాదానం నాగేందర్ పార్టీ మారుతారని హాప్రచారం సాగుతుంది.ఈ ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు.దానం నాగేందర్ దీపాదాస్ మున్షీ సమక్షంలో హాకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీ హాబరిలోకి దింపే అవకాశం ఉందనే ప్రచారం సాగుతుంది.

# పెట్రోల్-డీజిల్ రేట్లు తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ..




విజయవాడ మన జనప్రగతి మార్చి 17:- పెట్రోల్-డీజిల్ రేట్లతో అల్లాడుతున్న జనాలకు కేంద్రం ఇటీవల తీపి కబురు చెప్పింది. లీటర్‌పై రూ.2 తగ్గించింది. అయితే, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఎంత తగ్గించినా, రేట్లు మాత్రం ఇంకా ఎక్కువగానే కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇంధన ధరల రేట్లు ఎక్కువగా ఉన్నాయి. ఏపీ, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోనే ఇంధన ధరలు ఎక్కువగా ఉండగా.. అండమాన్ అండ్ నికోబార్, ఢిల్లీ, ఈశాన్య రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉన్నాయి. స్థానికంగా ఆయా రాష్ట్రాల్లో విధిస్తున్న పన్నులు లేదా వాట్ ఆధారంగా ఈ ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో లీటర్ పెట్రోల్ ధర రూ. 100 కన్నా ఎక్కువగానే ఉంది. ఏపీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 109.87 కాగా.. లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కేరళలో లీటర్ పెట్రోల్ ధర రూ. 107.54గా ఉంది. ఇక కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో రూ. 107.39గా ఉంది. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రూ. 106.45గా, జేడీయూ-బీజేపీ అధికారంలో ఉన్న బీహార్‌లో రూ.105.16గా, రాజస్థాన్ లో రూ. 104.86 గా, మహారాష్ట్రలో రూ. 104.19 గా పెట్రోల్ ధరలు ఉన్నాయి. టీఎంసీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 103.93గా, ఒడిశాలో రూ. 101.04, తమిళనాడులో రూ. 100.73గా, ఛత్తీస్‌గఢ్‌లో రూ. 100.37గా రేట్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవుల్లో అత్యంత చౌకగా పెట్రోల్ లభిస్తోంది. ఇక్కడ ధర రూ. 82 కాగా, సిల్వాస్సా-డామన్‌లో లీటర్ ధర రూ. 92.38, రూ. 92.49గా ఉంది. ఢిల్లీలో రూ. 94.76, పనాజీ రూ. 95.19, అస్సాంలో రూ. 96.12గా రేట్లు ఉన్నాయి. డీజిల్ రేట్ల విషయానికి వస్తే ఏపీలో లీటర్ రూ. 97.6, కేరళలో రూ. 96.41, తెలంగాణలో రూ. 95.63గా ఉంది. బీజేపీ పాలిత ప్రాంతాల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్‌లలో ఇంధన ధరల రేంజ్ లీటర్‌కి రూ. 92-93 ఉంది. ఒడిశా, జార?ండ్‌లతో కూడా ఇదే రేంజ్ ఉంది. గత మూడు త్రైమాసికాలుగా ఇంధన రిటైలర్లు లాభాలను గడిస్తున్నాయి. దీంతో ఇంధన ధరల్ని తగ్గించారు. లోక్‌సభ ఎన్నికల వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల కోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి.

# కేసీఆర్ గంజాయి మొక్కలు నాటారు..

## వాటిని పీకి పడేస్తా..



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 17:- కేసీఆర్ గంజాయి మొక్కలు నాటారు.. వాటిని పీకి పడేస్తా.. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేషన్ లకు ముందు డబ్బులు ఇవ్వండి.. తర్వాత జీరో బిల్లు అవ్వండి అని మాకు నోటీసు ఇచ్చారని గుర్తు చేశారు. ఇంటి పేరు తన్నీరు ఉన్నంత మాత్రాన నువెం పన్నీరు కాదంటూ హరీష్ రావుకు చురకలంటించారు. నువ్వు కూడా ఎక్కువ రోజులు ఆ సీటులో ఉండవు అంటూ హెచ్చరించారు. అన్ని గంజాయి మొక్కలు పీకి పడేస్తా అన్నారు. ఫార్మ్ హౌస్ లో ఉండి ఆదేశాలు జారీ చేస్తే అమలు చేస్తున్నాడని మండిపడ్డారు. అన్నిటినీ సెట్ చేస్తా అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల అంతా గ్రేటర్ పరిధిలోకి.. మాకు ప్రపంచం తోనే పోటీ అన్నారు రేవంత్ రెడ్డి. లక్ష కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టారు.. బిల్లులు మీ తాత కడతాడా? అని ప్రశ్నించారు. అప్పులు మేము చెప్తే.. ఆస్తులు వాళ్ళు చెప్పారని అన్నారు. మరి బకాయిలు ఎవడు కట్టాలి.. అవెందుకు చెప్పరు? అని ప్రశ్నించారు. ఏడాది లో 70 వేల కోట్లు అప్పులకే చెల్లించాలని క్లారిటీ ఇచ్చారు. 60 వేల కోట్లు జీతాలు.. పెన్షన్లు ..సర్కారు నడవడానికి అవుతుందన్నారు. 11 వేళా కోట్లు ఒకటో తేదీ అవసరమని చెప్పారు. కేంద్రం.. గవర్నర్ తో మంచి విధానంతో ఉంటున్నామని, ప్రజలకు ఉపయోగ పడేదే మా విధానం అన్నారు. కారు షెడ్డుకు పోయింది.. కేసీఆర్ ఇంటికి పోయిందంటూ వ్యంగాస్త్రం వేశారు. సామాజిక న్యాయం కి వేదిక కాంగ్రెస్ అన్నారు. గత కేబినెట్ ని మా కేబినెట్ చూడండి అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాథమిక ఆలోచన మా సామాజిక న్యాయం, సలహాదారు.. విప్.. లలో కూడా సామాజిక సమతుల్యం పాటిస్తున్నామని తెలిపారు. మా నిర్ణయాల్లో లోపం లేదని అన్నారు. వందల కోట్లు కాదు.. వేళా కోట్ల అవినీతి చేశారు బీఆర్ఎస్ వాళ్ళు.. విచారణకు ఆదేశాలు ఇచ్చామని క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగ బద్దంగా విచారణ చేస్తారన్నారు. పారదర్శక విచారణ ఉంటదని చెప్పారు.

# మోడీ అప్పులు పాలు చేసి దేశాన్ని తాకట్టు పెడుతున్నాడు



కడప మన జనప్రగతి మార్చి 17:- రాష్ట్రానికి, దేశానికి జగన్ మోడీ రాహుకేతువుల్లా తయారయ్యారని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి విమర్శించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. మోడీ అప్పులుపాలు చేసి దేశాన్ని తాకట్టు పెడుతున్నాడని ఆయన మండిపడ్డారు. సబ్కా వికాస్ బదులు సబ్కా వినాశ్ గా దేశాన్ని బీజేపీ తయారుచేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ అప్పులుపాలు చేసి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నాడని, రాష్ట్రాన్ని జగన్ రుణాంధ్రప్రదేశ్ గా మార్చాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో తాలిబన్ల పాలనను మించిపోయిందని, మాఫియా రాష్ట్రంగా, డ్రగ్స్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని జగన్ మార్చేశాడని తులసి రెడ్డి విమర్శలు గుప్పించారు. జగన్ పాలన అప్పులు ఫుల్, అవినీతి ఫుల్ గా మారిందని, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు మోడీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయాయని, ఈ మూడు పార్టీలను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈడినట్లే వుంటుందన్నారు. అంతేకాకుండా.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించి ఆంధ్ర రాష్ట్రానికి మంచి చేసుకుందామని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎన్నికల రావడంతోనే అన్నక్యాంటీన్ సేవలకు అంతరాయం



ప్రొద్దుటూరు మన జనప్రగతి మార్చి 17:- ఎన్నికల కోడ్ రావడంతోనే అన్న క్యాంటీన్ సేవలకు అంతరాయం కలుగుతోందని టిడిపి రాష్ట్ర నాయకులు సి. ఎం. సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్న క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 జూలై 5వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ అన్న క్యాంటీన్ ద్వారా ఆదివారాలు మినహా 217 రోజుల పాటు రోజుకు 5000 మంది చొప్పున, దాదాపు 11లక్షల మందికి ఆకలి తీర్చామని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరు నియోజక వర్గంలో ఈ కార్యక్రమం జరగడం ఆనందకరమన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్ సేవలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అనంతరం టిడిపి జనసేన బిజెపి కూటమి విజయం సాధించి ప్రభుత్వం రాగానే తిరిగి ప్రభుత్వ సారధ్యంలో కొనసాగిస్తామని వివరించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, మాజీ పట్టణాధ్యక్షులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అటు హిందుత్వానికి ఇటు ముస్లింల ఆచారాలకు

# విలువనిచ్చే వారు దూదేకుల కులస్తులు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 17:- అటు హిందుత్వానికి ఇటు ముస్లింల ఆచారాలకు విలువనిచ్చే వారు దూదేకుల కులస్తులని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్ లోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ నూరు బాషా దూదేకుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారి ఉద్దేశించి మాట్లాడుతూ దూదేకుల కులస్తులతో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని వారికి ఇష్టమైనదే తాను ఇష్టంగా భావిస్తానని వారికి ఇష్టం లేనిది తాను ఏనాడు ఇష్టపడనని తెలిపారు దూదేకుల కులస్తులకు కావలసిన వాటిని సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. దూదేకుల కులస్తులు అంటే దేశంలోనే లౌకికత్వానికి ప్రతిరూపాలుగా నిలుస్తారన్నారు అటు హిందుత్వానికి ఇటు ముస్లింల ఆచారాలకు విలువనిస్తూ హిందూ ముస్లిం భాయి భాయి అన్న నిదానంతో జీవనం కొనసాగిస్తున్న వర్గం దూదేకుల కులస్తులే అని అభిప్రాయపడ్డారు. దేశంలో పరమత సహనానికి నిలువెత్తు నిదర్శనం నూర్ భాషా దూదేకుల కులస్తులేనని పేర్కొన్నారు. వాస్తవంగా దూదేకుల కులస్తులంటే పత్తిలో గింజలు వేరు చేసి దూది ఏకి పరుపులు దిండ్లు తయారు చేసే వారిని కాలక్రమమైన ఆవృత్తి అంతరించడంతో మరొక వృత్తిని అందిపుచ్చుకొని జీవన ప్రయాణం కొనసాగించారన్నారు అభివృద్ధి విరోధకుడు నంద్యాల వరదరాజు రెడ్డి కావాలో లేక నిత్యం ప్రజలతో మమేకమై ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించే యువకుడు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కావాలో ప్రజలు నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నిజంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా వల్ల మీకు మేలు జరిగి ఉంటేనే ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డిని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓతూరు రసూల్ నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల కులస్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు పట్టణ నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులు నాగూరు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని నూర్భాష దూదేకుల సంఘం నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా ఎస్సీ మాదిగలనే కేటాయించాలి

### నగిరిపాటి సంతోష్



రైల్వే కోడూరు మన జనప్రగతి మార్చి 17:- రైల్వే కోడూరు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిని మాదికులకే కేటాయించాలంటూ టిడిపి తెలుగు యువత జిల్లా సెక్రెటరీ నగిరిపాటి సంతోష్ రైల్వే కోడూరు ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పేర్కొన్నారు. 1956 నుండి కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ కూడా మాదిగలకు టికెట్ ఇవ్వకుండా మాలలకు మాత్రమే టికెట్ ఇస్తూ మాదిగలకు అన్యాయం చేస్తూనే వస్తున్నారు. అలాగే ఇప్పుడు వచ్చిన వైసీపీ పార్టీ కూడా మాలలకే టికెట్ ఇస్తూ మాదిగలను విస్మరిస్తున్నారు. టిడిపి పార్టీ అయినా రైల్వే కోడూరు నియోజకవర్గానికి సంబంధించి మాదిగల కు టికెట్ ఇస్తే మాదిగలందరూ కలిసి మోకమ్మడిగా తమ ఓట్లను టిడిపి పార్టీకి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. లేదంటే మాదిగలం అందరం కలిసి ఇండిపెండెంట్గా నైనా లేదా మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన ఎం ఎస్ పి పార్టీ ద్వారా అయినా పోటీ చేసి మాదిగల సత్తా ఏమిటో చూపుతామని సవాల్ విసిరారు. టిడిపి అధిష్టానం ప్రస్తుతం 2024 లో జరగబోయే ఎన్నికలకు రైల్వే కోడూరు నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థిని మాదిగలకు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలుపొంద వలసినదిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.నగిరిపాటి సంతోష్ కుమార్, తెలుగు యువత జిల్లా సెక్రెటరీ. నగిరిపాటి వినోద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి. రెడ్డి పాక మహేష్ జనసేన నాయకులు, పెంచలయ్య,సిద్దయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. సురేంద్ర, శివయ్య,కుంచెం హరి, నగిరిపాటి కళ్యాణ్, చందు, నరేంద్ర, నారాయణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# 29వ రోజు ఎన్నికల ప్రచార హోరు



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 17:- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే, వైసీపీ శాసనసభ ప్రొద్దుటూరు అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డితో కలిసి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం 29వ రోజు ఆదివారం ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో సాగింది. ఈ సందర్భంగా వారికి కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి, ఇన్చార్జి కొవ్వూరు చైతన్య రెడ్డి, సీనియర్ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలతో 21వ వార్డు ప్రజలు అపూర్వ ఆదరణ చూపించారు. మరొకమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని, మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని, గడపలోని ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా రోడ్డు డ్రైన్ సమస్యలు లేకుండా చేశామని, నియోజకవర్గంలో రైతులకు 23 రైతు భరోసా కేంద్రాలకు 3 కొట్లు సొంత డబ్బుతో 23 ట్రాక్టర్ లు పనిముట్లు పంపిణీ చేశానని వివరించారు. 80 సంవత్సరాలు పై బడిన వారికి ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించే అవకాశం ఇచ్చిందని, 80 పైబడిన వారికి మానసిక, శారీరక స్థితి సరిగ్గా ఉ ఒడదు కనుక ఎన్నికల కమిషన్ ఓటు ఫ్రొం హొం అంటుందని, ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి వరదరాజుల రెడ్డి కి 85 సంవత్సరాలు వ్యక్తి ప్రజా సేవకు అనర్హుడని స్పష్టం చేశారు. 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గావుండి 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇక్కడ ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, జడ్పీటీసీ జేష్టాది శారద, శివాలయం చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఆదర్శ కాలనీ యువత, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు



కడప మన జనప్రగతి మార్చి 17: - సాధారణ, పార్లమెంట్, 2024 ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై.. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తోపాటు జేసి గణేష్ కుమార్, నగర కమీషనర్, డిఆర్వో గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్, ప్రత్యూష లు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉ ఒదన్నారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్ కు సంబందించిన ఫోటోలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, వారి తరపు ఐటి సహాయకులకు ఎన్నికల నిబంధనలకు సంబందించిన అన్ని రకాల అంశాలపై అవగాహన పెంచే శిక్షణా కార్యక్రమాలను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గుర్తించిన ఫోటోలను, పోస్టర్లను మరియు ఫ్లెక్సీ/బ్యానర్లను 24 గంటల్లో తొలగించడానికి చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు, పైకి లు / బ్యానర్లు తొలగించడంతో పాటు.. ప్రయివేటు కార్యాలయాల్లో, ప్రాంతాల్లో ఫ్లెక్సీ/పోస్టర్లను/బ్యానర్లను తొలగించే చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వలంటీర్లను అప్పుజెప్పడం లేదని, ఎక్కడైనా ఎన్నికల విధులకు పరోక్షంగా వలంటీర్లు సహకరిస్తున్నారనే విషయం తమ దృష్టికి వస్తే.. శాఖా పరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని తెలిపారు అదే విధంగా ఎన్నికలు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అధికారులకు ఆదేశాలు జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు, డిఐఓ విజయ్ కుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన" కార్యక్రమం తాత్కాలిక రద్దు

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు




కడప మన జనప్రగతి మార్చి 17 : – సాధారణ ఎన్నికలు –2024 సందర్భంగా ఈ నెల 18వ తేది (సోమవారం) నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో... భారీగా బంగారం పట్టివేత




న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 17:– ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని పట్టుకున్నారు కస్టమ్స్ అధికారులు. సుమారు 3353 గ్రాముల బంగారాన్ని సీజ్ చేసినట్టు అధికారులు చెబుతున్నారు. సీజ్ చేసిన బంగారం విలువ రూ. 1.92 కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. విదేశీ ప్రయాణీకులు బంగారాన్ని పేస్టుగా మార్చి లగేజ్ బ్యాగ్ లో దాచి పట్టుకొస్తుండగా తనిఖీలు చేపట్టడంతో బట్టబయలైంది. దుబాయ్ నుండి తీసుకొచ్చిన బంగారాన్ని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని వాష్ రూమ్ వద్ద మరో వ్యక్తికి అప్పగిస్తుండగా కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారుల నుంచి బురిడి కొట్టించడానికి బంగారాన్ని వివిధ పద్ధతుల ద్వారా రవాణా చేసేందుకు స్మగ్లర్లు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, కార్గో ఎయిర్‌లో అత్యాధునిక స్కానింగ్‌తో డిఆర్ఐ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ స్కానింగ్‌లో బంగారం గుట్టు బయటపడింది. అక్రమ బంగారం సరఫరా కేసును నమోదు చేసిన అధికారులు.. ఇద్దరు విదేశీ ప్రయాణీకులతో పాటు మరో ఇద్దరిని కస్టమ్స్ బృందం అదుపులోకి తీసుకున్నారు. మొత్తం నలుగురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



కడపఅన జనప్రగతి మార్చి 17: – సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం విజయవాడ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోగా ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ ఇప్పటికే తొలగించి ఉండాలని, ఆలాగే అలాగే వివిధ పబ్లిక్ ఆస్తులైన బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన ప్రకటనలు, గోడపై రాతలు, పోస్టర్లు, కటౌట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సి–విజిల్ మానిటరింగ్, ఫిర్యాదుల సత్వర పరిష్కారం, వార్తాపత్రికల లోని ప్రధాన ఫిర్యాదులు, 24 గంటల్లో తీసుకున్న చర్యలు, ఫిర్యాదుల నిర్వహణ అప్లికేషన్, నివేదిక నిర్వహణ, వాటి స్థితి నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కోర్టు కేసులు ఏవైనా ఉంటే నిర్లక్ష్యం చూపరాదని, వాలంటీర్లకు సంబందించిన విధులపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వివరించారు. రోజువారీ నివేదికలైన బి8, బి9, బి10, బి11, ఎంసీసి 1–1, 1–2, ఎంసీసి II నివేదికలు ఎప్పటికప్పుడు చేరవేయడానికి పటిష్ట యంత్రాంగం సిద్దంగా ఉండాలని, ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే పనిచేసేలా చూడాలని ఆదేశించారు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశానుసారం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి నివేదించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి కలెక్టరేట్ బోర్డ్ మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు తో పాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, నగర కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్, ప్రత్యూష,ఆర్వో లు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానిదే విజయం.. పొత్తుదే గెలుపు

## కూటమిదే పీఠం పవన్ కళ్యాణ్



విజయవాడ మన జనప్రగతి మార్చి 17:– టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడిగా నిర్వహించిన చిలకలూరిపేట 'ప్రజాగళం' సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. మూడు పార్టీల పొత్తు కుదిరిన అనంతరం తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ, నారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకే వేదిక కనిపించడంతో.. అభిమానులు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పవన్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రారంభమైన పొత్తు.. ఇప్పుడు బెజవాడ దుర్గమ్మ సాక్షిగా కొత్త రూపు తీసుకోబోతోందన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక సారా వ్యాపారి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం పవన్ చెప్పారు. ఐదుకోట్ల మందికి అండగా ఉంటానని చెప్పేందుకు మోదీ వచ్చారన్నారు. అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోందని.. అమరావతికి అండగా ఉంటానని చెప్పేందుకు మోదీ వచ్చారన్నారు పవన్. ఎన్డీఏ కలయిక.. ఐదుకోట్ల మంది ప్రజలకు ఆనందం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కురుక్షేత్రంలో మోదీ పాంచజన్యం పూరిస్తారని పవన్ చెప్పారు. డబ్బు అండ చూసుకుని ఏదైనా చేయగలనని జగన్ అనుకుంటున్నారని ఫైర్ అయ్యారు. రావణ సంహారం జరుగుతుంది.. త్వరలోనే రామరాజ్య స్థాపన జరుగుతుందన్నారు పవన్. అమరరాజా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఏపీ నుంచి వెళ్లిపోయాయని.. ఏపీకి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పోతున్నాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రగతి 2019లో 10.24 శాతం ఉండగా.. ఈరోజు –3 శాతానికి దిగజారిపోయిందన్నారు. అభివృద్ధి లేక అప్పులతో నలిగిపోతున్న ఏపీ ప్రజానీకానికి నరేంద్రమోదీ రాక బలాన్నిచ్చిందన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



వేంపల్లె మన జనప్రగతి మార్చు 16:–మానవత అధ్యక్షుడు చల్లా బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి కోరారు.ఆదివారం వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఉన్న బస్ షెల్టర్ ప్రాంతంలోని చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వేసవి దృష్ట్యా చలివేంద్రం ప్రారంభించడం అభినందనీ యమన్నారు. అలాగే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవ కార్యక్రమాలు ప్రశంసనియమన్నారు. ప్రయాణికులు, చోదకుల కోసం చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ఈ వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ చక్రపాణి రెడ్డి,సహాయ ఛైర్మన్ రవిశంకర్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ రాజారాం, ఓబుల్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి భారతీ,కోశాధికారి శ్రావణ్ కుమార్,డాక్టర్ అరుణ్,గోపి,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వీడి 100 మంది వరకు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైకాపాలోకి చేరిక



బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 17 :– బొమ్మనహాల్ మండల పరిధిలోని బండూరు,దేవగిరి,ఏలంజి, గ్రామాలలో మండల నాయకుడు, ఎం.సి.హెచ్.రాజు కుమార్.మరియు ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప.వారి సమక్షంలో.రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ నీ వీడి 100 మంది వైస్సార్సీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిదంగా ఏళంజి గ్రామానికి చెందిన 10 కార్యకర్తలు మరియు బండూరు,దేవగిరి,గ్రామస్తులు 90 కుటుంబాలకు వారికి పార్టీ కండువా కప్పి మనస్ఫూర్తిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి,మరియు మెట్టు మాట్లాడుతూ,పార్టీలోకి వచ్చిన వాళ్లకు అన్న విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రతి కార్యకర్తలు అందరికి అండగా ఉంటానని, కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు,పార్టీలోకి వచ్చిన వాళ్ళు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీసీ ఎస్సీ ఎస్టీలకు పార్టీలో గుర్తింపు గుర్తింపు ఇచ్చినందుకు,బడుగు బలహీన వర్గాలు అందరూ బాగుపడాలంటే జగనన్న ప్రభుత్వంలోని బాగుపడతారని,అందుకే తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి రావడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమం మండల కన్వీనర్ ఆర్.రామాంజనేయులు,రాజ్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి, వెంటాక్షపతి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,వైస్ ఎంపీపీ రమేష్,లోకేష్,పరమేశ్వర, గాదిలింగ,యోగేశ్వర్ రెడ్డి,సింగేపల్లి కృష్ణ,ముక్కన్న,మండలంలో ఉన్న సర్పంచ్ లు,ఎంపీటీసీలు,వివిధ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,వైసిపి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఇల్లు

## - రెండు లక్షల 50 వేలు నష్టం



ఉరవకొండ మన జన ప్రగతి మార్చి 17.ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని పాల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో గాజుల మల్లాపురంలో విద్యుత్ షార్ట్సటై హరిజన లింగన్న గుడిసె పూర్తిగా కాలిపోయింది ఇంటిలో ఉన్న నిత్యవసర వస్తువులు బట్టలు, నగుదు వెడ్డి సామాన్లు పూర్తిగా ఖాళీ బుడదయ్యావి ఫైర్ ఇంజన్ సకాలంలో రాకపోవడంతో పూర్తిగా కాలిపోయింది. లబ్ధిదారుబోరున విలపించారు

# ఎలక్షన్ కోడ్ రావడంతో

## చెన్నూరులో ప్రచార హోర్డింగ్‌లు, పోస్టర్లు తొలగింపు

చెన్నూరు మన జనప్రగతి మార్చి 17:– రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు శాసనసభ ఎలక్షన్ కోడ్ శనివారం సాయంత్రం ప్రకటించడంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి. ముఖేష్ కుమార్ మీనా. జిల్లా కలెక్టర్ మరియు ప్రధాన ఎన్నికల అధికారి వి. విజయ్ రామరాజు ఆదేశం ప్రకారం మండల కేంద్రమైన చెన్నూరు తోపాటు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు. గ్రామపంచాయతీ కార్యాలయాలు. గ్రామ సచివాలయాలు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంబంధించిన చిత్రాలు. కార్యాలయాల వద్ద ప్రచార హోర్డింగ్ లు . కటౌట్లు. బ్యానర్లు. తొలగించేందుకు ఎంపీడీవో. సుబ్రహ్మణ్యం శర్మ. మండల తాసిల్దార్ ప్రకాష్ బాబు. చెన్నూరు సిఐ. పార్థసారథి. చెన్నూరు గ్రామపంచాయతీ కార్యదర్శి. రామ సుబ్బారెడ్డి లు చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు తొలగింపు చర్యలు తీసుకున్నారు. ఇంటింటికి చౌక దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేసే వాహనాలకు కూడా స్టిక్కర్లు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రచారాలకు సంబంధించిన వాటిని తొలగించారు. కొన్నిచోట్ల స్టిక్కర్లు అంటించారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ అధికారులు సచివాలయ ఉద్యోగులు సిబ్బంది హాజరై తొలగింపు చర్యలు తీసుకున్నారు.

# అభివృద్ధి సంక్షేమ ప్రదాతను ఆశీర్వదించండి

## సీకే దిన్నే జడ్పిటిసి పోచం రెడ్డి, నరేన్ రామాంజనేయులు రెడ్డి



చెన్నూరు మన జనప్రగతి మార్చి 17:- కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయులు పోచం రెడ్డి నరేన్ రామాంజనేయులు రెడ్డి అన్నారు, ఆదివారం మండలంలోని ముండ్లపల్లె, రాచినాయపల్లె గ్రామపంచాయతీలోతన తండ్రి పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చారో అవన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు, ప్రతి ఇంటికి ప్రభుత్వం తరఫున లబ్ధి జరిగి ఉంటేనే తనకు ఓటు వేయాలని కోరారు. కులాలకు మతాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు, అందరూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మా సీమ బాబు, సర్పంచ్ లు అల్లాడు పాండు రంగారెడ్డి, సొంట్టం నారాయణరెడ్డి, తుంగ చంద్రశేఖర్ యాదవ్, రమణారెడ్డి, హరి ,మాజీ సర్పంచ్ లావణ్య, శివారెడ్డి, బాబు రెడ్డి, శివారెడ్డి, జిలాని భాష, జనార్దన్ రెడ్డి, కిషోర్, రమేష్ రెడ్డి, నరసుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ సురేష్ బాబు .భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, ప్రదీప్ రెడ్డి, టిఎన్ మహేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ,అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# తొండూరు మండలంలో గుప్తనిధుల కలకం ..?



పులివెందుల మన జనప్రగతి మార్చి 17:- తొండూరు మండలంలోని మల్లెల గ్రామ సమీపంలో ఉన్న దేవర కోన వద్ద క్షుద్ర పూజలు కలంకం తలెత్తింది స్థానికులు తెలిపిన వివరాలు మేరకు శనివారం అర్ధరాత్రి మల్లెల సమీపంలో ఉన్న దేవరకోన వద్ద కొందరు బయట వ్యక్తులు క్షుద్ర పూజలు చేస్తున్నారని అక్కడున్న యానాదులు గ్రామస్తులు తెలియజేయడంతో గ్రామ ప్రజలు మరియు పోలీసులు వెళ్లి వారి నదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు ఒక సమాచారం శనివారం అర్ధరాత్రి ఈ సంఘటన దొరికితే ఇంతవరకు ఎందుకు ఈ విషయంపై చర్యలు చేపట్టలేదని దీని వెనుక ఎవరైనా ఉన్నారా లేక ఏదైనా రాజకీయ కారణాలవల్ల మీరు రక్షణ కల్పిస్తున్నారా అన్న సందేహాలు గ్రామస్తులు వెలుగుతున్నారు కారులో క్షుద్ర పూజకి కావాల్సిన టెంకాయ పూలు పండ్లు తో పాటు వివిధ పూజ సామాగ్రి తీసుకొని ఈ దేవాలయం సమీపంలో గుప్తనిధుల కోసం ఆలోచనతో వచ్చారని ఇది యానాదులు చూసి బయట ప్రపంచానికి తెలియడంతో అసలు విషయం బయటపడిందని మరికొందరు చర్చించుకుంటున్నారు ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తన రాజకీయ పలుకుబడితో ఎలాంటి కేసు లేకుండా బయటకు పోయాడని మరికొందరు చర్చించుకుంటున్నారు ఈ విషయంపై తొండూరు ఎస్సై లక్ష్మీనారాయణ ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అది పూర్తిగా అవాస్తవం అనుమానితుడు కేరళ మర్మ వైద్యుడు అని అతను వైద్య నిమిత్తం అనంతపురం వెళ్ళగా అక్కడి నుంచి తిరిగి ప్రొద్దుటూరుకి తిరుగు ప్రయాణంలో వారి సమీప మిత్రులు మల్లెల సమీపంలో వారి తోట వద్ద ఉన్నారని అక్కడ వదిలేస్తే నేను ఆ వెహికల్ లో వెళ్తానని వారికి చెప్పగా వారు ఆ పని నిమిత్తం తోట దగ్గరికి వెళుండగా అక్కడున్న గాలిమరలు సెక్యూరిటీ సిబ్బంది తమకు ఫోన్ చేయగా వెళ్లి విచారించి మరియు వారి ఆధార్ కార్డులను అన్ని వెరిఫికేషన్ చేసిన తర్వాత పేరు అటువంటి వారు కాదని 41 క్రింద బైండోవర్ చేసి నమోదు చేయడం జరిగిందని తెలిపారు వీరికి క్షుద్ర పూజలు గుప్తనిధులకు ఎలాంటి సంబంధం లేదని ఎస్సై తెలిపారు

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

## ఎం.ఈ.ఓ.-2 వి.మల్లికార్జున



బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 17 :- బొమ్మనహాళ్ మండల పరిధిలోని హెూన్నూరు, గోవిందవాడ, కల్లుహెూల్ల, ఉద్దేహళ్, శ్రీదరగట్ట, లింగదహళ్, నేమకల్లు, మురిడి, గుడిసెలపల్లి, మండలం చుట్టుపక్కల అన్ని గ్రామాల నుంచి 1209 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు,పరీక్షలు రాస్తున్న విద్యార్థిని.విద్యార్థులు.హాల్ టికెట్ తో మరియు అందులో ప్రధానోపాధ్యాయ సంతకం తప్పనిసరి తీసుకొని,8:30 కే పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది, ఈ యొక్క విద్యార్థిని విద్యార్థులు బొమ్మనహాల్ మండలం కేంద్రంలోని పరీక్షలు రాస్తున్న కేంద్రాలుగా ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.మరియు.బొమ్మనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కళాశాల, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్.మరియు.పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేయడం జరిగినది, విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క హాల్ టికెట్ నందు పొందుపరిచిన పరీక్షా కేంద్రానికి చూసుకొని ముందుగానే హాజరు కావాల్సిందిగా తెలియజేస్తూ,పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడం జరిగినది,అని ఎం.ఈ.ఓ.-2 వి.మల్లికార్జున తెలియజేస్తూ,అన్ని పరీక్షా కేంద్రాల్లో తనిఖీల నిమిత్తం ఫ్లేయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్,అబ్జర్వేషన్లో ఉంటారు,అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎలాంటి మాస్ కాపీ పాల్పడకుండా మంచిగా పరీక్షలు రాయవలసిందిగా తెలియజేయడమైనది,

# సైకిల్ గుర్తుకే మన ఓటు వేయండి

## తెదేపా నాయకులు



యాడికి, మన జనప్రగతి మార్చి 17 :- యాడికి గ్రామ అభివృద్ధి ప్రదాత జెసి ప్రభాకర్ రెడ్డి , జె.సి అష్మిత్ రెడ్డి ని గెలిపించాలని టిడిపి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలిపారు. యాడికి పట్టణంలో ఆదివారం సంత మార్కెట్ వీధిలో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెడుతున్న పథకాల గురించి ఇంటింటికి వెళుతూ టబాబు సూపర్ సిక్స్ఉ మేనిఫెస్టోని ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ., రానున్న సార్వత్రిక ఎన్నికలలో మన ఎమ్మెల్యే అభ్యర్థిగా మన జెసి అష్మిత్ రెడ్డి కి ప్రజలందరూ మద్దతు పలకాలన్ధారు. తద్వారా మన గ్రామ అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలియజేశారు. మీ అమూల్యమైన ఓటు ను సైకిల్ గుర్తుకే వేసి., వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించమని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు., నరసింహ చౌదరి.,కృష్ణమూర్తి చౌదరి., సాయి పవన్ చౌదరి., బేల్దారి బాలకృష్ణ కోదూరు నీలకంత రెడ్డి., షేక్ మహమ్మద్ రఫీక్.,వెంకటేష్., బాలు., రాజా.,డేవిడ్ (బ్యాచ్),తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అడ్డపల్లకి గ్రామోత్సవం

## పల్లకిలో ఊరేగిన గవిమఠం పీఠాధిపతులు

## ఆకట్టుకున్న సంప్రదాయ కళాకారుల నృత్యాలు



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 17:- చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అడ్డపల్లకి-గ్రామోత్సవం వైభవంగా జరిగింది. పట్టణంలోని వెలిగొండ రహదారిలో ఉన్న విడిది మఠంలో పీఠాధిపతికి గవిమఠం మేనేజర్ అర్చకులు ప్రత్యేక పాదపూజ నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్ర స్వాముల వారిని పల్లకిలో కూర్చోబెట్టి పురవీధుల గుండా మేళా తాళా లతో,సంప్రదాయ నృత్యాల నడుమ ఘనంగా ఉరేగించారు. ఈ సందర్భంగా కర్నాటక రాష్ట్రానికి చెందిన కళాకారుల తాళాల నృత్యం, వీరభద్ర వేషదారి నాట్యం పలువురిని ఆకట్టుకుంది. డప్పు వాయిస్తూ కళాకారులు చేసిన నృత్యాలు చూపరులను కట్టిపడేసాయి. ఈ ఉత్సవంలో గవిమఠం గజలక్ష్మి (ఏనుగు) ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గవిమఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కల్యాణి స్వామి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 17:- వృద్ధులకు మాలమహానాడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా సభ్యులు మొలక బాల రామాంజనేయులు, మోహన్ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. బాల రామాంజనేయులు పెద్ద పెద్ద బండరాలను కొట్టి జీవనోపాధి చేసుకుంటున్నారు. సంపాదించిన దానిలో దశమ భాగం పేదల పెన్నిధి కోసం పాటుపడుతుంటారు. ప్రతి ఏటా పేదలను ఎంచుకొని వస్త్ర దానాలు చేస్తుంటారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సైతం ఉచిత అన్నదానాలు ఏర్పాటు చేస్తారు. అంబేద్కర్ భావజాలం కలిగిన మొలక రామాంజనేయులు ఆయన ఆశయాలకు అద్దం పడుతున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాలకు అంబేద్కర్ చిత్రపటాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. శ్రామికుల హక్కుల కోసం పోరాటం చేస్తుంటారు.

# నవభారత నిర్మాణంలో, విద్యార్థిని, విద్యార్థులది, కీలక పాత్ర

## టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి



బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 17 :- నేడు కనేకల్ మండల పరిధిలోని అన్ని పరీక్ష కేంద్రాల యందు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని.విద్యార్థులను ఉద్దేశించి. కణేకల్ మండలం టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి.వారు మాట్లాడుతూ, "నవభారత నిర్మాణంలో విద్యార్థిని విద్యార్థులది కీలక పాత్ర"అటువంటి విద్యార్థులు తమ విద్యార్థి,దశలో మొదటిసారి పబ్లిక్ పరీక్షలను ఎదుర్కొంటున్న సందర్భంలో ఎటువంటి భయభ్రాంతులకు లోను కాకుండా తమ స్వశక్తితో,పరిపూర్ణ జ్ఞానంతో పరీక్షలను ఎదుర్కొని, నవభారత నిర్మాణంలో భాగంగా తమ తొలి అడుగులు వేస్తారని భావిస్తూ,పరీక్ష రాస్తున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు,మంచి ఆరోగ్యం ఉండాలని ఆశిస్తూ నా యొక్క శుభ ఆశీస్సులు తెలుపుతూ,"ఆల్ ది బెస్ట్. మీ..కణేకల్ మండల.టౌన్ కన్వీనర్,టి.కేశవరెడ్డి."

# ఉల్లంఘనకు విరుద్ధంగా పార్టీల జెండాలు



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 17:- ఉరవకొండ ఎన్నికల కోడ్ వచ్చినా ఉరవకొండలో మాత్రం విరుద్ధంగా జాతీయ రహదారి 42 లో అనంతపురం ఉరవకొండ బళ్ళారి జాతీయ రహదారిపై కొన్ని పార్టీలకు సంబంధించిన పార్టీ జెండాలు తొలగించకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. తక్షణమే వివిధ పార్టీల జండాలను తొలగించి నియమ నిబంధనలను పాటించాలని పట్టణ పలువురు కోరుతున్నారు.